# సురపురం

## మెడోస్ టైలర్ ఆత్మకథ



అనువాదం జి.కృష్ణ

# సురపురం

## మెడోస్ టైలర్ ఆత్మకథ




**482, శాంతినగర్**

**కె.టి. రోడ్, తిరుపతి – 517 507**

ఫోన్ : 0877–2232888

# సురపురం

మెడోస్ టైలర్ ఆత్మకథ


మలిసారి ముద్రణ : **జులై, 2011**

ప్రచురణ : **రాజాచంద్ర ఫౌండేషన్**
**తిరుపతి**

కవర్ డిజైన్ : **కె.రమేష్**
డిటిపి : **ఎం.గిరివర్మ**

ప్రతులకు : **విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు**
**నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ, హైదరాబాద్**
**ఎమ్మెస్కో, విజయవాడ**

ముద్రణ : **సాయిబాండ్స్ ప్రింట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై**

వెల : **రూ. 100/-**

# మా మాట

**రా**జాచంద్ర ఫౌండేషన్ ప్రథమ ప్రచురణ శ్రీ సంజీవదేవ్ స్వీయచరిత్ర 'తుమ్మపూడి' సమగ్ర సంకలనానికి మీరందించిన స్పందన సహకారాలకు మా కృతజ్ఞతలు.

మా ఫౌండేషన్ ద్వితీయ ముద్రణగా నైజాం రాజ్యంలో సురపురం సంస్థానంలో 1860లలో పనిచేసిన బ్రిటిషు అధికారి మెడోస్ టైలర్ ఆత్మకథను మీ ముందుకు తీసుకు వస్తున్నాము. దీన్ని తేట తెలుగులో ప్రముఖ పాత్రికేయుడు, నేటి పాత్రికేయ తరానికి గురుతుల్యుడు, కీర్తిశేషులు జి.కృష్ణ గారు అనువదించి 1986వ సంవత్సరంలో పుస్తకంగా ప్రచురించారు. ఈ పుస్తకం పునర్ముద్రణకు పెద్ద మనసుతో అనుమతించిన శ్రీ కృష్ణ గారి కుమారుడు, ప్రముఖ పాత్రికేయుడు రాజశుక గారికి, వారి కుటుంబ సభ్యులకు మరియు మాకు సహకరించిన శ్రీ వేమూరి సుబ్బరామ శర్మ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. మెడోస్ టైలర్ గీసిన మంచి చిత్రాలను మాకు అందచేసిన చిరంజీవులు రమ్య, శ్రీరామ్ దంపతులకు మా ఆశీస్సులు.

మా ఫౌండేషన్ కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా వుంటున్న మా అన్నయ్య శ్రీ జుజ్జవరపు బులి చిట్టి, చిరంజీవులు రాణి, జయశ్రీ, జ్యోతి, రాధ, రాంబాబు మరియు శ్రేయోభిలాషులు Incap భగవంతరావు, Coastal Agro రామకృష్ణ, Sudha Agro రామకృష్ణ, Sameera Oils శ్రీనివాస్, LANCO శ్రీనివాస్, EMESCO విజయకుమార్, ఎ.వి.వి., నారాయణరావు, చిట్టూరి నరేంద్ర, పసుపర్తి మధు మరియు తెర వెనకనే వుంటున్న మరెందరో ఆప్తులు మా రాజా చంద్ర పట్ల చూపుతున్న ప్రేమానురాగాలకు మా నమస్సుమాంజలి. మా ఫౌండేషన్ తదుపరి కార్యక్రమాలకు కూడా మీ అందరి అండదండలు కోరుకుంటూ... **–జుజ్జవరపు చంద్రమౌళి,**

**రాజాచంద్ర ఫౌండేషన్.**

## ఇదీ వరుస


| | | |
|---|---|---|
| ఈ మధ్య నేను కొల్లగొట్టిన హృదయాలు | - | 3 |
| నా మాదిగ గూడెం యాత్రా విశేషాలు | - | 5 |
| నాన్న... ఓ పదమూడేళ్ళ కూతురు | - | 7 |
| తులమ్మ విజయం | - | 9 |
| ప్రిన్సిపాల్ అను ఓ వడ్డీ వ్యాపారి కథ | - | 12 |
| చిటికీసర చెట్టుకి కాసిన తియ్య మామిడి పండు | - | 13 |
| నాయనమ్మ 2010 | - | 15 |
| అనుమానం పెనుభూతం | - | 17 |
| బామ్మ - బీటీ వంకాయ | - | 19 |
| ఇప్పుడు స్త్రీలు సాల్మన్ చేపలు కారు | - | 21 |
| ప్రేమలేఖ నేర్పిన గుణపాఠం | - | 23 |
| కురిసింది వానా... కాలేజి లోనా | - | 25 |
| మా అమ్మే తోటమాలి అయితేనా... | - | 28 |
| మా వూళ్ళో కుక్కల పండుగ | - | 31 |
| బేగం ఎంత సొగసు గత్తె!! | - | 34 |
| నడి వయసు వేళ ఒళ్ళు మండి జంప్ జిలానీ | - | 36 |
| ఆనంద్ వాళ్ళ అమ్మ | - | 39 |
| అరచేతిలో అక్వాగార్డ్ | - | 41 |
| మా అల్లరి విజ్జి కనిపించుట లేదు | - | 43 |

# పరిచయం

ప్రాణికోటికి జాతక దశలున్నట్లే దేశాలకు కూడ గ్రహబలం ఉంటుందని తోస్తుంది. పందొమ్మిదో శతాబ్ది భారతదేశ చరిత్ర ఈ దృష్టిలో పరిశీలించితే ఈ అంశం మరీ స్పష్టం కావచ్చు. అది మహాపురుషుల యుగంగా రాణించింది. ఆ యుగంలో జన్మించిన మహానుభావులందరూ అదృష్ట జాతకులు. వారు అన్ని రంగాల్లోనూ అగ్రేసరులు. భారతదేశం వారికి ఇల్లూ వాకిలీ అయినా దిగంత విశ్రాంత కీర్తులు. ఇక్కడ పుట్టిన వారేకాదు – ఈ నేలపై అడుగు పెట్టిన వారికి కూడ ఆ భాగ్యం లభించడం విశేషం.

నల్లని వారిని తెల్లవారు పాలించిన రోజులవి. వారంటే దేశంలో ఇంతా అంతాకాదు – ఎంతో అభిమానం అంకురించిన కాలమది. ఎవరి పూర్వజన్మ సుకృతమో భారతీయ సంస్కృతి వారి ఎదలో నాటింది శార్మణ్య దేశంలో జన్మించిన మోక్షముల్లరు వేద సంస్కృతి నారాధించినాడు. గ్రియర్సను భిన్న స్వరాలలో భారత వాణిని విన్నాడు. జోన్సు కణ్వాశ్రమంలో విహరించిన శకుంతలను దర్శించినాడు. గెటే తన్మయుడైనాడు. కాల్డువెల్ తెలుగుబిడ్డలకు తల్లి మాటలు వినిపించినాడు. బ్రౌను మాటల మూటల నందించినాడు. పందొమ్మిదో శతాబ్ది చరిత్ర ఈ మహాయజ్ఞంతో పూర్ణమైంది.

దీనితో కేవలం శ్వేత జాతీయులే కాక, అరేబియా పారశీక దేశాల నుంచి వచ్చిన మహానుభావులు కూడ పాల్గొన్నారు. వారు మహా మహిమలను, శక్తులను సాధించినవారు – పాండితీ సంపన్నులు – ఉన్నత విద్యావంతులు – కులీనులు.

వీర లిట్లుండ సామాన్యుల వర్గ మింకొకటి – ఇటువంటి యజ్ఞంలో ప్రధానపాత్ర నిర్వహించింది. వారు పొట్టకూటికై స్వదేశం వదిలి సాహసంచేసి ఊరుకాని ఊరుకు వచ్చి ఉద్యోగాలు చేసి తమ ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చి స్థిరకీర్తులైనారు. ఈ పరంపరలో తెలుగువారికి ప్రత్యేకముగా చిరస్మరణీయుడు, ఆత్మీయుడు మెడోస్ టైలర్.

టైలర్ మహానుభావుడు, తెలుగువారికి సన్నిహితుడు. లివర్‌పూల్లో జన్మించి, 1823 ప్రాంతంలో భోగ్యం పండించుకొనడానికి భారతదేశం వచ్చినాడు. బొంబాయిలో వ్యాపార సంస్థలో కొన్నాళ్ళు పనిచేసి, నిజాం సైన్యంలో చేరి అచిరకాలమున మహోన్నత పదవి నధిష్ఠించినాడు. నిజాం అసఫ్‌జాహి వంశీయుడు. లాక్షణికంగా అతనిది మహమ్మదీయ

రాజ్యమైనా దానిలో ప్రధాన భాగం తెలుగు మండలం. టైలరు జీవితం నిజాం రాజ్యానికి అంకితమయింది. కనుక ఆయన చరిత్ర తెలుగు చరిత్రయే. అతని వ్యక్తిత్వం ఆదర్శప్రాయం కనుక అందరికి ఆత్మీయుడు. తెలుగు నవలపై టైలరు ప్రభావం ప్రగాఢంగా ప్రసరించింది. తెలుగులో చరిత్రాత్మక నవలకు జీవము నొసగిన వారు చిలకమర్తి లక్ష్మీనరసింహము పంతులు గారు. వీరు రచించిన చారిత్రాత్మక నవలలో ఆర్యమైనది హేమలత. ఈ ప్రక్రియలో సంవిధానంలో చిలకమర్తివారిపై టైలర్ ప్రభావం గణనీయమైనది. టైలరు భారతదేశ చరిత్రకు సంబంధించిన సంఘటనలను ఇతివృత్తంగా గ్రహించి చాంద్‌బీబి, టిప్పుసుల్తాను మొదలగు నవలలను రచించినారు. ఇవి తెలుగులో చారిత్రాత్మక నవల ఆవిర్భావమునకు దోహదము చేసినాయి.

టైలర్ 1824 నుండి 60 వరకు దాదాపు ముప్పదియారు ఏండ్లు మన దేశంలో వున్నాడు. సివిల్, మిలిటరీ ఉద్యోగాలను నిర్వహించినాడు. ఈతని ఉద్యోగ జీవితంలో అధిక భాగం సురపురం సంస్థానాలకు అంకితమయింది.

టైలర్ వ్యక్తిత్వం విలక్షణమయింది. సాహసము, పట్టుదల, ఉత్సాహము, చిత్తశుద్ధి, నిరంతర శ్రమ, సేవానిరతి, ప్రభుభక్తి, కార్య సాధనము, మానవతా దృక్పథము, బహు భాషాధ్యయనము, పరిశోధనము అనేవి టైలర్‌లో రాశీ భూతమయినవి. ఈతని వుద్యోగములో ప్రధానంగా ఎన్నదగిన సందర్భము లెన్నియెూ ఉన్నవి. వుద్యోగమునసరించి బాధ్యతలను నిర్వహించేటప్పుడు టైలరు కఠినంగా వర్తించినా వైయక్తికంగా అతడు దయామయుడు. ఎందరినో ఆపత్కాలంలో ఆదరించినాడు. నిజాం సోదరి కళ్యాణీ జాగీర్దారు భార్య, భర్తపోరు పడలేక ఆమె నానావస్థల నొందింది. చివరికి టైలరు నాశ్రయించి సహాయాన్ని కోరినప్పుడు ఆయన మానవతా దృక్పథంతో రక్షణనిచ్చి హైదరాబాదు పంపినాడు. ఒకానొక పోలీసు అధికారి మరణించినప్పుడు దీనావస్థలో నుండిన అతని సతీసుతులకు సహాయం చేసినాడు.

గోలకొండ ప్రాంతంలో అతని సాహస చర్యలను, అపూర్వమయిన మానసిక శక్తిని, సైనికులు ప్రత్యక్షంగా చూసి ఆశ్చర్య చకితులయినారు. వారు అప్రయత్నంగా 'మహాదేవ బాబాకీ జై' అని టైలరు గారిని జయధ్వానముతో ప్రశంసించినారు, నాటినుండి ప్రజలు అతడిని మహాదేవబాబా అని ఆదరించినారు.

ఈతని జీవితానికి, వ్యక్తిత్వానికి వన్నె చిన్నెలు కూర్చినది సురపుర సంస్థానోద్యోగం. గుల్బర్గా అనబడు కలబరిగె మండలంలో సురపుర మొక సంస్థానం. ఆ సంస్థానంలో టైలరు ప్రధానాధికారిగా నియమింపబడినాడు. ఆ సంస్థానంలోని ప్రతి అణువుతో అతడు ఆత్మీయతను పెంచుకొన్నాడు. సంస్థాన చరిత్రతోపాటు వ్యక్తుల ఆంతరంగిక విషయాలనుగూడ దాపరికం లేకుండా వివరించినాడు. ఈ సందర్భంలో మహారాణి ఈశ్వరమ్మ చినబాసప్పతో నడిపిన రహస్య ప్రణయాన్ని వెల్లడించుటకు వెనుదీయలేదు.

ఈశ్వరమ్మ సామాన్య స్త్రీ కాదు. సాహసం మూర్తీభవించిన రాణి. అరబ్బులు, రోహిల్లాలు ఆమె కై జీతగాండ్లు. అసలు వారసుడు రాజకుమారుడు యుక్తవయస్కుడు కాదు. పెద్దినాయకుడు సంస్థాన ప్రతినిధి. కాని సంస్థాన వ్యవహారాల్లో ఈశ్వరమ్మదే పై చేయి. రాణి వ్యక్తిత్వాన్ని టైలరు సరసంగా చిత్రించినాడు. ఆమె చీకటి తప్పులను రచ్చకు ఎక్కించినాడు. ఇటువంటి అంశమును చిత్రీకరించటంలో కొందరు విభిన్న ధోరణులను అనుసరించినారు. జర్మనీదాసు 'మహారాజా', 'మహారాణి' అనే గ్రంథాల్లో భారతదేశంలోని వివిధ సంస్థానాధిపతులు, మహారాణులు, ఉంపుడుగత్తెలు, వారి భోగలాలసతను నగ్నంగా చిత్రించినాడు. సుప్రసిద్ధ రచయిత కుష్వంత్ సింగ్ గారు ప్రముఖ ఆంగ్ల వారపత్రికలో సంపాదకీయం వ్రాస్తూ వ్యక్తుల అంతరంగిక విషయాలను, ప్రత్యేకించి ప్రణయ జీవితాన్ని స్కాచ్‌గానీ, కాఫీగానీ సేవిస్తూ బాతాఖానీగా చర్చించవచ్చుకానీ వారి జీవిత కాలంలో వారి రహస్య క్రీడలను రచ్చ కెక్కించడం సబబు కాదని సూచించినారు. ఈ నైతికస్థాయిని అందరూ పాటించినట్లు లేదు.

టైలరు సురపుర సంస్థానంలో శాంతిభద్రతలను నెలకొల్పుటకు చిత్తశుద్ధితో ప్రయత్నించినాడు. అత్యంత క్లిష్టమయిన బేడర్ల సమస్యను సవ్యంగా పరిష్కరించినాడు. టైలరు వారిని నయమార్గాన లొంగదీసినాడు. ఇతర సమస్యల నిట్లే కుదిర్చినాడు. రాజకుమారుని తన కుమారుని వలె కాపాడినాడు. ఆంగ్లేయుడగు వైద్యాధికారి వలన అతనికి ఆంగ్లము, పారశీకము, మరాఠీ, తెలుగు భాషల నేర్పించినాడు. అతనిని చంపుటకు కుట్రలు జరిగితే వానిని కూడా అణచినాడు. సంస్థానములో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టించినాడు. పన్నులు సక్రమంగా వసూలు చేయించినాడు. టైలరు, సతీ మరణముతో క్రుంగిపోక మేరు నగధీరుడై నిరంతరము సంస్థానాభివృద్ధికి పాటు పడినాడు.

టైలరు ఉద్యోగ జీవితమొక ఎత్తు – అతని రచనా వ్యాసంగమొక ఎత్తు. టైలరు అధిక విద్యా సంపన్నుడు కాదు. కాని అనుభవము మూర్తీభవించిన వాడు. పట్టాలులేని పాండిత్యమాతనిది. ఈతడు ఆంగ్ల వాఙ్మయమున కొనర్చిన సేవ విశిష్టమయింది. మరాఠీలో దినచర్య వ్రాసినాడు. స్కాచ్ తరవాత నవలాకారుడుగ ఈతనికి ప్రశస్తి ఉన్నది. మనదేశపు చరిత్రను వస్తువుగా గ్రహించి చరిత్రాత్మక నవలలు వ్రాసినాడు. ఈతని కృతులలో 'Confessions of a thug' బహుళ ప్రచారము పొందింది. మనదేశానికి వచ్చిన విదేశీయులు తమ యాత్రానుభవములను వ్రాసినట్లే టైలర్ తన జీవిత కథను 'The story of my life' అను పేర ప్రకటించినాడు. ప్రస్తుతము పరిశీలనలో ఉన్న గ్రంథమిదే. జనన మాదిగా శైశవము – బాల్యము – ఉద్యోగ దశ – అన్నింటిని సంవత్సర క్రమముగా వివరించినాడు. దినచర్య వ్రాసినట్లే ఉన్నది ఈ ఆత్మకథ. ఆదర్శప్రాయమయిన ఆత్మకథకు ఉండవలసిన లక్షణాలన్నీ ఈ గ్రంథంలో ఉన్నాయి, అతిశయోక్తులు, ఆత్మ స్తుతులు శ్రుతిమించలేదు. తనకాలపు పరిస్థితులను సరసంగా హృద్యంగా అందించినాడు. ఈతని

జీవితంలోని ఉద్యోగదశ భారతదేశ చరిత్రతో పెనవేసుకొన్నది. సురపుర సంస్థాన విశేషములు, బేదర్లు, అరబ్బులు, రోహిళ్లాలు, రాజకుమారులు, నిజాం చరిత్ర, జాగీర్దారుల వృత్తాంతము, విద్రోహచర్యలు, 1857 నాటి విప్లవము ఇవీ అవీ అననేల పందొమ్మిదవ శతాబ్ది రాజకీయ సాంఘిక చరిత్రకు ఈయన ఆత్మకథ రమణీయమయిన దర్పణం.

రచనా విధానం పరిశీలించితే ఇది రసవత్కావ్యం వలె ఉన్నది. పాఠకుని అనుక్షణం తనవెంట తీసుకొనిపోయే సజీవ రచన ఇది. ఈతని లేఖిని, కవితాశక్తి చిత్రీకరణశక్తితో రంగరించినట్లున్నది. సముద్రప్రయాణం, సైనిక గుడారములు, పర్వతములు, నదులు, లోయలు, ప్రకృతి దృశ్యములు రాజ ప్రాసాదములు, అంతఃపురములు, విద్రోహ చర్యలు అన్నింటినీ కన్నులకద్దినట్లే వర్ణించినాడు. వీనిలో కొన్ని సందర్భానుసారముగ సీత - తార అనే రచనలలో చోటువేసుకొన్నవి.

టైలర్ అనుభవాలలో, సూక్తులలో జీవిత సత్యం తొంగి చూస్తున్నది. సందర్భానుసారంగా ఈతడు వచించిన నీతులు. చిత్రించిన రీతులు దీనికి తార్కాణములు. వానిలో కొన్ని ఇవి.

– భాష నేర్చుకొనేటప్పుడు నుడికారం చక్కగా అభ్యసించాలి.

– భాగ్యవంతులు పన్నులు సరిగా చెల్లించరు. పేదలే నయం.

–ఒకానొక స్నేహితుని సలహా – ప్రజల కష్టాలను తెలుసుకోవాలని బాధ ఎందుకు? దువ్వినకొద్దీ దువ్వెన విరుగును కానీ చిక్కులు పోవు.

–కులీనులలో నెలకొన్న అవినీతి సాధారణ ప్రజలలో కానరాదు.

–రక్షణ కోసము ప్రజల మీద ఆధారపడటం మంచిది.

అన్నింటిలో తలమానికమయినది, చక్కని సందేశం 'భారతదేశ ప్రజలను ప్రేమించి పాలించండి' అనేది.

ఆంగ్లేయులు విభజించి పాలించినారని, ఒక కన్ను తూర్పు మండలంపై, ఇంకొక కన్ను తక్కిన భారత భూభాగంపై వేసి పరిపాలించినారని కొందరంటారు. టైలర్ నీతిని పాటించిఉంటే భారతదేశ చరిత్రగతి ఇంకొక విధంగా ఉండేదేమో! మహాదేవబాబా గారి మహోపదేశంలోని రాజనీతి అంతటిది.

ఇతిహాస పురాణాలను గడియలలో అనువాదం చేసికొన్న తెలుగువారు ఇంతటి ప్రశస్త గ్రంథాన్ని ఏనాడో ఆంధ్రీకరించవలసినది. భారతీయ భాషలలో దీని అనువాదం వచ్చినదో లేదో తెలియదు. తెలుగులో ఇప్పటికైనా ఈ అనువాదం రావడం ముదావహం. ఆ భాగ్యం సుప్రసిద్ధ పాత్రికేయులు శ్రీ జి.కృష్ణగారికి లభించింది.

విషయ గౌరవం ఉన్న గ్రంథానువాదం గూర్చి, అనువాద రీతిని గూర్చి చెప్పడం ఔచిత్య విదూరమే కావచ్చు. కానీ మిత్రులు జి.కృష్ణగారి అనువాదాన్ని గూర్చి రెండు మూడు మాటలు చెప్పవలసి ఉన్నది. కృష్ణగారికి విస్మృతవీరులు, చరిత్ర అభిమాన విషయం. తెలుగు దేశానికి సంబంధించిన అనేకాంశములను గూర్చి వారు ఇదివరకే కొన్ని వ్యాసాలు ప్రకటించినారు. ఈ అనువాదం మూలానుసారిగా సాగింది. రచన సకల సుభోధంగా రమ్యంగా ఉన్నది. ప్రజల ఎదలతో సూటిగా మాట్లాడటం పాత్రికేయులకే చెల్లునని కృష్ణగారు ఈ అనువాదం వల్ల నిరూపించినారు. టైలరుకు పునర్జన్మ వచ్చినట్లున్నది. కృష్ణగారు రచనలలో అన్నింటికి మిన్నగా ఈ అనువాదం రాణిస్తుందనటానికి అణుమాత్రమయినా అనుమానం లేదు.

– డా. కె.గోపాలకృష్ణ రావు

హైదరాబాదు



మెడోస్ టైలర్ గీసిన పెయింటింగ్

# ఒకటవ అధ్యాయము

## (1808 – 1824)

నేను 1808 సెప్టెంబరు 25న లివర్‌పూల్ నగరంలో జన్మించాను. నా తండ్రి ఫిలిప్ మెడోస్ టైలర్. మా తాతగారు ఫిలిప్ టైలర్. మతగురువు, డబ్లిన్‌లో ఉండేవారు.

మా అమ్మ తండ్రి చాలా పురాతనమైన ప్రఖ్యాత దేశభక్తుల వంశానికి చెందినవాడు. ఆ వంశం వారికి దేశంలో ప్రత్యేకమైన గౌరవ లాంఛనాలు జరుగుతూండేవి. అట్లాగే మా తండ్రి తాతల కోవలో కూడా ప్రముఖులు అనేకులుంటూ ఉండేవారు. ఇరువైపులా చెప్పుకోతగ్గ గౌరవం గల కుటుంబం మాది.

మానాయన చిన్నప్పుడు జర్మనీలో చదువుకున్నాడు. తుపాకులను గురించి ఆయన బాగా ఎరుగు. మస్కెట్ల కంటే రైఫుళ్ళు చాల అనువుగా ఉపయుక్తంగా పని చేస్తవని అనుభవపూర్వకంగా తెలుసుకున్న వ్యక్తి. డర్బీ ప్రభువు ఆజమాయిషీలో లివర్‌పూల్ నగరంలో ఒక రైఫుల్ సైనిక దళానికి శిక్షణ కూడా ఇచ్చాడు. మా నాయన వివాహం 1807లో జరిగినది. మొత్తం ఐదుగురు కుమారులు జన్మించారు. వారిలో ముగ్గురు బ్రతికి బట్టకట్టారు. నేను పెద్దవాణ్ణి.

నా పుటక తర్వాత మావాళ్ళు ఇల్లు మారారు. మంచి చోటుకే మారినప్పటికి అక్కడ నా ఆరోగ్యం చెడింది. అందువల్ల నన్ను మా తాతగారి వద్దకు పంపారు. అక్కడ నేను చదవటం వ్రాయటం నేర్చుకున్నాను. ఐదవ ఏడు వచ్చిన తరువాత తల్లితండ్రుల ఇంటికి తిరిగి వచ్చాను. జీవితంలో వ్యాపారిని కావాలని నా ఆశ. మానాన్న వ్యాపారం చేస్తుండే చోటికి ఎవరికి చెప్పకుండా బయలుదేరాను. దోవ తప్పాను. ఏడుపు వచ్చింది. ఆ స్థితిలో నన్ను మా నాన్న స్నేహితుడొకరు చూసి ఇంటికి చేర్చారు. ఆ రోజు రాత్రి నాకు అన్నం పెట్టవద్దని శాసించాడు మా నాయన. కానీ మా అమ్మ అన్నం నా గదిలోకే తెచ్చి పెట్టి నన్ను పడుకోబెట్టి, నా ప్రక్కనే కూర్చుని నన్ను క్షేమంగా ఇంటికి చేర్చినందుకు దేమునికి కృతజ్ఞత చెప్పుకుంది.

ఇది జరిగిన కొన్నాళ్ళకు నన్ను, నా తమ్ముడు రాబర్టును బడిలో చేర్చారు. అది 1814వ సంవత్సరం. ఆ ఏడాది జరిగిన ఎన్నికలలో మా అమ్మ టోరీల పక్షాన ప్రచారం

చేసినది. మా నాయన విగ్గుల పక్షాన ప్రచారం చేశాడు. ఆ ఎన్నికల తిరునాళ్ళలో మేము కూడా ఎంతో సంబరం అనుభవించాము.

ఆ తరువాత మా అమ్మనాన్నలతో లండన్ వెళ్ళాను. అక్కడ సాఖి అనే ఆమె మొగ్గలు వేయటం చూశాను. 60 అడుగుల పగ్గాన్ని నిటారుగా నిలిపి దానిపై నెక్కి ఆమె నాట్యం చేసింది. నేను ఇంటికి తిరిగి వచ్చి ఈ దృశ్యాన్ని వర్ణించి చెప్పగా మా తమ్ముడు నేను చాలా గొప్పవాణ్ణి అయి పోయినాననుకున్నాడు.

ఈ స్థితిలో మా నాయన వ్యాపారం దెబ్బతింది. అప్పులన్నీ తీర్చగా ఏమీ మిగలలేదు. పెద్దయిల్లు ఖాళీచేసి లివర్‌పూల్‌కు 3 మైళ్ళ దూరాన మరొక ఇల్లు అద్దెకు తీసికొన్నాము. లోగడ గడిపిన జీవనానికి ఎంతో తేడా ఉన్నప్పటికీ, ఇక్కడ హాయిగానే ఉన్నది. ఎక్కటానికి చెట్లున్నాయి. "కోతులవలె చెట్లెక్కి అమ్మను భయపెడుతున్నారుట్రా" అని నాయన కూకలేస్తూ ఉండేవారు. అప్పట్లో మా నాయనది ఒక చిన్న ఉద్యోగం. పేదరికమే.

కొంత కాలానికి – కొద్ది దూరంలో ఉన్న ఒక బళ్ళో నన్ను చేర్చారు. తల్లితండ్రులను విడిచి అక్కడ వసతి గృహంలోనే ఉన్నాను. సాటి విద్యార్థులు నన్ను ఏడిపించారు. ఒకనాడు మా అమ్మ నా కొక కేక్ పంపించింది. దానిని వంద మంది విద్యార్థులు కోసి పంచుకున్నారు. తిన్నారు. నన్ను ఏడిపించటం మానివేశారు. అయితే ఆ బడిలో దారుణమైన శిక్షలు విధించే వారు. విద్యార్థుల వీపులు పగిలిపోతూ ఉండేవి. అనేక పర్యాయాలు నా అరచేతిలో గాయాల నుంచి బెత్తపు ముళ్ళు (పీచులు) లాగి పారవేస్తూ ఉండేవాణ్ణి. తిండి బాగానే ఉండేది. వాస్తవానికి ఆ బడికి మంచి పేరు ప్రఖ్యాతులే ఉండేవి. 1817లో ఇంటికి పారిపోయాను. పరుగెత్తడంలో ఎప్పుడూ నేను ప్రజ్ఞావంతుడనే. వీపుమీద అరచేతుల్లో ఉన్న గాయాలు మా అమ్మకూ, నాన్నకూ చూపాను. అంతే మళ్ళీ వెళ్ళలేదు. ఆ బడిలో నేర్చుకున్నదల్లా స్పెల్లింగు. చావగొట్టి స్పెల్లింగు బుర్రలోకి చేరుకునేటట్లు చేసేవారు.

మా తమ్ముడు, నేనూ మరొక బడిలో చదవ నారంభించాము. ఆ అయ్యవారు ఒక సోమరి. ఆయనకు నిద్ర అంటే ఇష్టం. దానికి వేళాపాళా లేదు. ఆయన భార్య ఒడ్డూ, పొడుగూ మనిషి. ఆవిడ కొక మీసకట్టు కూడా ఉండేది. ఆమె వచ్చేసరికి మా అల్లరి, ఆయన నిద్ర కడబట్టేవి. ఇట్లా ఎక్కువ కాలం గడవలేదు. నన్ను కుక్క కరచింది. గాయం దారుణమై ఇంటికి తిరిగి వచ్చివేశాను. అది మానటానికి చాలా కాలం పట్టింది. ఈలోగా మా నాయనకు మళ్ళా నౌకరీ పోయింది. అందరం డబ్లిన్‌కు వెళ్ళిపోయాము. మళ్ళీ అక్కడ బడిలో చేరాము. ఈ బడిలోనూ శిక్షలు దారుణమైనవే. లాటిన్, గ్రీక్, ఫ్రెంచి భాషలు నేర్పేవారు. నాకు ఫ్రెంచి భాష, లెక్కలు తప్ప మరేమీ సరిగా వచ్చేవికావు. మా అమ్మ బైబిలు నుంచి పాఠాలు చెప్పుతూ ఉండేది. అవి మాత్రం సరిగానే తలకెక్కుతూ ఉండేవి. ఏమైనప్పటికీ కాలక్షేపం జరుగుతూ ఉండేది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2132**

* * *